# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 6 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 10 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :6 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 10 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా

- కోనసీమ జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభ
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించినట్టు వెల్లడి
- భూమికి పూర్తి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు
- రూ.240 కోట్లతో ఈపీడీసీఎల్ గ్రిడ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన



పెన్ పవర్ డెస్క్:సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముం దుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటిం చారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచడవ పండువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తుచేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

- మిగతా 2లో



## నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు

## చంద్రబాబు ట్వీట్

- మూడేళ్ల క్రితం తన అరెస్టును గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో నిజం గెలిచిందన్న టీడీపీ అధినేత
- రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాల నిర్వహణ
- తెలుగు జాతిని నంబర్ 1 చేయడమే తన లక్ష్యమని పునరుద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:"ప్రజల కోసం నిలబడితే ప్రజలు మన వెంట నిలబడతారు, నిజం కోసం నిలబడితే నిజమే మనల్ని నిలబెడుతుంది. ఇదే నా నమ్మకం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు అన్నారు.

- మిగతా 2లో



## 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

- చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి మూడేళ్లు పూర్తి
- 'నిజం గెలిచింది' నినాదంతో నిరసన తెలిపిన నారా లోకేశ్
- 53 రోజుల నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగింపు
- జగన్ కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టారని లోకేశ్ ఆరోపణ
- ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నిరసన తెలిపారు. 'నిజం గెలిచింది' అనే నినాదంతో ఉండవల్లిలోని తన నివాసంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, నాటి ఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ స్పందిస్తూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున నాటి ముఖ్యమంత్రి జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించి చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయించారని

- మిగతా 2లో

## ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల



- సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితా ప్రదర్శన
- 15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా రూపకల్పన
- 19న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా రూపకల్పన

- మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి

- అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని పిలుపు
- సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా



పెన్ పవర్ డెస్క్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల

- మిగతా 2లో



## తిరుమల భక్తులకు ఇకపై రూ.10 లక్షల బీమా

- భక్తుల ప్రమాద బీమా రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- సహజ మరణానికి రూ.2 లక్షల బీమా
- బీమా పథకానికి ఎల్ఐసీకి రూ.2.12 కోట్ల ప్రీమియం చెల్లింపు
- లడ్డూ తయారీకి 400 అదనపు పోస్టులకు ప్రతిపాదనలు
- ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ తయారీకి ప్లాంట్

- మిగతా 2లో



## తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త..

## కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్‌కు గ్రీన్ సిగ్నల్
- అరక్కోణం-రేణిగుంట మధ్య 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం
- మూడు ప్రాజెక్టుల కోసం రూ. 10,021 కోట్లు కేటాయింపు
- ఏపీ, తెలంగాణలో రైల్వే సామర్థ్యం పెంచడమే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం

- మిగతా 2లో

## మళ్లీ అదే సెంటిమెంట్‌తో... జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు



- మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్
- 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం
- బాపట్ల జిల్లా పర్చూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన
- 2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన
- 'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్

- మిగతా 2లో

## "బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?".. మీడియాపై పినరయి విజయన్ ఫైర్

- ఈడీ కేసుపై మీడియా ప్రశ్నలకు తీవ్రంగా స్పందించిన పినరయి విజయన్
- "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అంటూ విలేకరులపై ఆగ్రహం
- విజయన్, ఆయన కుమార్తె, అల్లుడిపై కేసు నమోదు చేయాలని ఈడీ సిఫార్సు
- విలేకరులతో మాట్లాడటానికి విజయన్ నిరాకరించడం కొత్తేమీ కాదని విశ్లేషణలు
- గతంలోనూ మీడియా ప్రతినిధులపై ఆయన ఇలాగే ప్రవర్తించారు



పెన్ పవర్ డెస్క్:కేరళ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మరోసారి మీడియా ప్రతినిధులపై తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు గురించి మీడియా వెంటపడడంతో సహనం కోల్పోయారు. "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అని

- మిగతా 2లో



## 'ఎంత ధైర్యం?'..

### విద్యార్థికి నోటీసులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- న్యాయ విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు
- నోటీసులు ఉపసంహరించినా తీవ్రంగా స్పందించిన కోర్టు
- విద్యార్థులపై చర్యలు వద్దని గతంలోనే ఆదేశాలిచ్చామని గుర్తుచేసిన కోర్టు
- యూపీ అధికారులపై అలహాబాద్ హైకోర్టు మండిపాటు
- ఆకృతి చౌధరి ఎన్ఎస్ఏ నిర్బంధం రద్దు

- మిగతా 2లో

## ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదు

- ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు



పెన్ పవర్ డెస్క్:ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు.ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల

- మిగతా 2లో

# వంచులలో రైతులకు రాజ్మా విత్తనాల పంపిణీ

**90 శాతం రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి**

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** గూడెం కొత్తవీధి మండలంలోని వంచుల పంచాయతీలో బుధవారం ఎంపీటీసీ జోరంగి సరస్వతి కూటమి నాయకుల ఆధ్వర్యంలో రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ సహాయకురాలు చల్లంగి రీనా, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని రైతులకు రాజ్మా విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకురాలు రీనా మాట్లాడుతూ రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి రాజ్మా పంటలో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం



రైతులకు 90 శాతం రాయితీపై అందిస్తున్న రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పౌరసరఫరాల శాఖ సర్కిల్ 3 అధికారుల తీరు వేరయా

- సర్కిల్ త్రీ లో తిష్ట వేసిన అధికారులకు బదిలీల ఉండవా
- యూనియన్ నాయకుల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తున్న తీరు
- తమ అనుజ్ఞ శిష్య, నాయకుల బృందానికి అదనపు బియ్యం అలాట్ మెంట్ లు
- అదనపు అలాట్మెంట్ తీసుకున్న డీలర్లపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయాలని డిమాండ్



**గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్09:** పౌరసరఫరాల శాఖ అధికారుల విధులు వినూత్న రీతిలో నిర్వహించడం గమనార్హం.

సరుకుల కేటాయింపుల్లో వ్యత్యాసం

పెద్ద డీలర్లకు 18 నుంచి 20 టన్నులు చిన్న డీలర్లకు పది టన్నుల నుంచి 12 టన్నులు కేటాయించడం ఏమిటని పలువురు డీలర్లు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. డీలర్ల వ్యవస్థలో లోటుపాట్లకు కారణభూతమైన వ్యక్తులు ఎవరని తెలిసినప్పటికీ ఉదాసీన వైఖరితో వ్యవహరిస్తున్న సర్కిల్ త్రి అధికారులనూ ఎంత ప్రశంసించిన తక్కువే. ఎవరెలా పోయిన మాకేంటి మా ముడుపులు మాకు వస్తే చాలు అన్న చందా అన్న చిన్న డీలర్లను భయభ్రాంతులకు గురి చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ జీవనాన్ని సాగిస్తున్న అధికారులు ప్రశంసనీయం. ఏళ్లు తరబడి సర్కిల్ త్రి ఆఫీస్ లోనే తిష్ట వేసిన అధికారులకు బదిలీల ఉండవా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నాయకులు చెప్పిందే వేదవాక్కుగా భావిస్తూ తమ విధులను నిర్వహిస్తూ ఎవ్వరి దగ్గర తప్పు దొరక్కుండా వ్యవహరిస్తున్న తీరు అభినందనీయం. నెలవారి మామూలు ఏరియా ఒక ఏజెంటును నియమించుకుంటూ మూడో కంటికి తెలియకుండా వసూలు వసూలు చేయించుకొని తమ జేబులో నింపుకుంటున్న అధికారులు పౌరసరఫరాల శాఖను ఆమె ఉద్ధరిస్తున్నట్టు వ్యవహరిస్తున్నారు. విధులు చక్కగా నిర్వహిస్తున్నట్లు పై అధికారులు మెప్పుకై వ్యవస్థలో లోటుపాట్లను తెలియపరచకుండా వ్యవస్థ తీరు బాగా ఉందని నివేదికలు పంపుతూ తమ పని తాము చూసుకుంటున్న వైనం గర్హనీయం . సెప్టెంబర్ 8 ,9 తారీకులలో పలు డిపోలలో సరుకు నిల్వలో ఉన్నప్పటికీ కొందరు తమ అనుజ్ఞ , ప్రియా శిష్య, నాయకులు డీలర్లకు అదనపు ఎలాట్మెంట్ అని రెండు టన్నుల నుండి మూడు టన్నుల వరకు వేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకుంటున్నారు. నాయకులు చెప్పిన వారికి చెప్పినట్టుగా అదనపు అలాట్మెంట్ ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేస్తున్న నాయకులు వైనం కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై శాఖ ప్రక్షాళన జరిగేనా అధికారుల తీరు చిన్నపాటి డీలర్లకు అశని పాతంలా లాగా ఉంది. డీలర్ సంఘం నాయకులు బినామీలుగా అవతారం ఎత్తి ఐదు ,ఆరు షాపులు నిర్వహిస్తూ రెండు చేతుల సంపాదనతో తమకేమిటి అన్న భావనతో వ్యవహరిస్తూ తీరును డీలర్లు తప్పుపడుతున్నారు. ఇన్స్పెక్షన్లని చిన్న డీలర్లను పలు బెదిరింపులకు గురి చేస్తూ తమ అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్న అధికారులు ఏమనాలో తెలియడం లేదు ,ఇంద్రుడికో న్యాయం చంద్రుడిగా న్యాయం అన్న తీరున విధులు నిర్వహించడం బహుళ ప్రశంసనీయం. అదనపు ఎలాట్మెంట్ తీసుకున్న డీలర్ల పై ప్రత్యేక నిఘా పెట్టి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని పలువురు చిన్న డీలర్లు కోరుతున్నారు. ఎలాట్మెంట్లలో వ్యత్యాసాలు లేకుండా రాండమ్ సిస్టంలో ఒక తీరున సరుకులు కేటాయించిన కార్డు వినియోగదారులకు డీలర్లను ఇబ్బందులు ఉండమని పలువురు మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. కోసమెరుపు గతంలో ఏ ఎస్ ఓ 03గా విధులు నిర్వహించిన అధికారి ఏసీబీ తనిఖీల్లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన విషయం విధితమే ఇందులో కొందరు చెకింగ్ ఇన్స్పెక్టర్లు అదృష్టవశాత్తు తప్పించుకున్నారని వాదన వినికిడిలో ఉంది.

# తాగునీటి కోసం తంటాలు..

- పూడుకుపోయిన బావిని బాగు చేసుకుంటున్న గ్రామస్తులు
- మూడు రోజులుగా నీటి సరఫరా బంద్..
- కాలిపోయిన మోటార్ స్టార్టర్, కండెన్సర్లతో ఇబ్బందులు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని వి.చెరపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా తీవ్ర మంచినీటి కొరత నెలకొంది. గ్రామానికి తాగునీరు సరఫరా చేసే మోటార్ స్టార్టర్, కండెన్సర్లు కాలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్తులు తెలిపారు. దీంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గంగా గతంలో వినియోగించిన, ప్రస్తుతం పూడుకుపోయిన పాత మంచినీటి బావిని పునరుద్ధరించేందుకు ఏకమయ్యారు. గ్రామస్తులంతా కలిసి బావిలో పేరుకుపోయిన మట్టిని తొలగించి, శుభ్రం చేసి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్నారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలిపోయిన మోటార్ స్టార్టర్, కండెన్సర్లను మరమ్మతు చేసి, గ్రామానికి మంచినీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అరడ చిన్నబ్బాయి, పొత్తూరు విజయ్, అరడ నారాయణ, అరడ గాబ్రియేల్‌తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ.. ఉన్నతాధికారులు సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# వెలంపేటలో ‘ఉన్నచోటనే మురికివాడ పునరాభివృద్ధి’కు శ్రీకారం

**రూ.28.44 కోట్లతో 177 పేద కుటుంబాలకు బహుళ అంతస్తుల గృహ సముదాయం**

**తొమ్మిది నెలల్లో నిర్మాణం పూర్తి.. జూన్ 2027 నాటికి ఇళ్ల అప్పగింత**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబరు 09:** రాష్ట్రంలో తొలిసారిగా మురికివాడల పునరాభివృద్ధిలో వినూత్న విధానానికి విశాఖపట్నం వేదికైంది. మురికివాడల్లో నివసిస్తున్న పేదలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా, వారు నివసిస్తున్న ప్రాంతంలోనే ఆధునిక గృహాలు నిర్మించి పునరావాసం కల్పించే ‘ఇన్‌సిటు స్లమ్ రీడెవలప్‌మెంట్’ ప్రాజెక్టుకు వెలంపేట లక్ష్మీనగర్‌లో బుధవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

జీవీఎంసీ సౌత్‌జోన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో 2,691 చదరపు గజాల విస్తీర్ణంలో రూ.28.44 కోట్ల వ్యయంతో 177 పేద కుటుంబాల కోసం స్టిల్ట్ ప్లస్ 12 అంతస్తులతో ఆధునిక గృహ సముదాయాన్ని నిర్మించనున్నారు. ఒక్కో గృహం 328 చదర పు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, కామన్ ఏరియాతో కలిపి సూపర్ బిల్టప్ ఏరియా 410 చదరపు అడుగులుగా ఉంటుం ది. ఒక్కో ఇంటి విలువ రూ.16.07 లక్షలుగా నిర్ణయించారు.

**తరలింపు లేకుండానే పునరావాసం**

సాధారణంగా మురికివాడల అభివృద్ధి సమయంలో అక్కడి ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారని, దీనివల్ల వారి జీవనోపాధి, పిల్లల విద్య, సామాజిక సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. వెలంపేటలో మాత్రం ప్రజలను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా అదే ప్రాంతంలో పునరాభివృద్ధి చేపడుతు న్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేసి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలపాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని, జూన్ 2027 నాటికి లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని మంత్రి సూచించారు. నిర్మాణంలో వేగంతో పాటు నాణ్యత, భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

**రూ.31.86 లక్షల అద్దె సహాయం**

నిర్మాణ కాలంలో లబ్ధిదారులు ప్రత్యామ్నాయ నివాసాల్లో ఉండేందుకు నెలకు రూ.3,000 చొప్పున మొత్తం రూ.31.86 లక్షల అద్దె సహాయాన్ని ప్రభుత్వం అందించింది. అనంతరం పలువురు లబ్ధిదారులకు నూతన గృహాలకు సంబంధించిన హామీపత్రాలను మంత్రి నారాయణ, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అందజేశారు.

చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వెలంపేట లక్ష్మీ నగర్ ప్రజల చిరకాల ఆకాంక్ష ఈ ప్రాజెక్టుతో నెరవేరుతోంద న్నారు. ప్రజలను వారి ప్రాంతం నుంచి దూరంగా తరలించ కుండా అన్ని మౌలిక సదుపాయాలతో గృహాలు నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యేందుకు లబ్ధిదారులు జీవీఎంసీ, నిర్మాణ సంస్థకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ పరిమిత స్థలంలో ఇలాంటి ప్రాజెక్టును చేపట్టడం సవాళ్లతో కూడుకున్నదన్నారు. నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులో పనులు పూర్తయ్యే లా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ వెలంపేట ప్రాజెక్టు



విశాఖ నగరాభివృద్ధిలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని అన్నారు. రాష్ట్రంలోనే తొలి నమూనా ప్రాజెక్టుగా దీనిని విజయవంతంగా పూర్తిచేసి, భవిష్యత్తులో ఇతర మురికివాడల పునరాభివృద్ధికి మార్గదర్శకంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. రామిరెడ్డి, జీవీఎంసీ అదనపు కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధు లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.














# పెరిగిన నిత్యవసర ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలి...!

- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చింతలపూడిలో నిరసన...
- అల్లూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి "పొట్టిక సత్యనారాయణ"



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 9 :**సామాన్యులు కొనుక్కొని తినే పరిస్థితి లేకుండా పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ధన్యం రాజు కనకరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో చింతలపూడి రహదారిపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, కనకరాజు, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర ధరలను వెంటనే తగ్గించి సామాన్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .అలాగే కొయ్యూరుమండలంలో గత మూడు నెలలుగా హెచ్ పి. గ్యాస్ సిలిండర్లు సరఫరా కాక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్యాస్ సరఫరా సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. వినియోగదారులు వినియోగించే గ్యాస్ సబ్సిడీ ఎవరికి పడుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు సమాయత్తం కావాలి


- మొండిగడ్డలో ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం మొండిగడ్డ పంచాయతీలో ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అడపా ప్రియాంక, పంచాయతీ వైసీపీ అధ్యక్షుడు గబులంగి సతీష్‌కుమార్, పంచాయతీ పార్టీ ప్రధాన కార్యదర్శులు కందుల లక్ష్మణరావు, లింగేష్, రైతు విభాగం అధ్యక్షుడు లోచలి సత్యనారాయణతో పాటు వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు మచ్చుల మత్స్య, పూజారి కాశీబాబు, కొలపరి బంగారయ్య, ఊలంగి మల్లిఖార్జునరావు, వంతల రాజారావు, జర్త బాలన్న, సీందేరి నారాయణ, బచ్చేలా నారాయణరావు, తాజా మాజీ వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీపై స్పందన.. దొడ్డికొండ-2లో డ్రైనేజీ ఏర్పాటుకు పరిశీలన

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అడుగులు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9**: పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దొడ్డికొండ-2 గ్రామంలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ పీసా కార్యదర్శి మాదిరి చంటిబాబు సమర్పించిన అర్జీపై అధికారులు స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, దామనాపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి కళ్యాణ్‌రావు గ్రామాన్ని సందర్శించి డ్రైనేజీ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు పీసా కార్యదర్శి చంటిబాబుకు వివరించారు. తొలుత కాలువలు తీయించి, అనంతరం సీసీ నిర్మాణం చేపట్టి పకడ్బందీగా డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించి చర్యలు చేపట్టనున్నట్లు తెలపడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వసుపరి బాబా కిరణ్,గోపాల్,బోర్ మెకానిక్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.?

## నిరంతరం ప్రజల కోసమే పని చేశాను - జెడ్పీ చైర్పర్సన్

రూ.25 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవననము ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 09.**వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుగ్రహంతో లభించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవితో తాను నిరంతరం ప్రజల కోసమే పని చేశానని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. బుధవారం ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు గ్రామంలో రూ 25లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నిధులు రూ.20 లక్షలు, మండల పరిషత్ నిధులు 5 లక్షలు కలిపి మొత్తం 25 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మించడం జరిగిందన్నారు. గిరిజన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగించిందని, ఆ ప్రభుత్వంలో తాను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. ముంచంగిపుట్టు మండలం నుంచి జెడ్పిటిసిగా తనను ప్రజలు ఎన్నుకున్నందుకు గాను వారి రుణం తీర్చుకునే అవకాశం లభించిందన్నారు. జిల్లా పరిషత్తు చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి నేటి వరకు నిరంతరం ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధి గురించి ఆలోచన చేశానన్నారు. ప్రతి రూపాయి గిరిజన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసమే వెచ్చించానని, మూడు జిల్లాలకు సమ ప్రధాన్యమిస్తూనే గిరిజన ప్రాంతం అభివృద్ధికి, గిరిజన ప్రాంతంలో మౌలిక వసతులు కల్పన కోసం నిరంతరం పనిచేశానన్నారు. పార్టీలకు అతీతంగా సమస్యను చెప్పిన ప్రతి ఒక్కరి విషయంలోనూ సానుకూలంగా స్పందించి పనిచేశానని ఆమె పేర్కొన్నారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, జోలపుట్టులో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించి కృషి చేస్తానన్నారు. కాగా కమ్యూనిటీ భవనము నిర్మాణం చేసిన జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దంపతులకు, ప్రారంభానికి వచ్చిన అరకు ఎమ్మెల్యేకు స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, వైసిపి అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, ఎంపిటిసిలు బజ్జంకి కమల, సుబ్బలక్ష్మి, మాజీ సర్పంచ్ లు దొర నీలకంఠం, వంతాల రామస్వామి, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, ఎండి సులేమాన్, వైసిపి సీనియర్ నాయకులు మూర్తి, రమేష్, రాంప్రసాద్, సన్యాసిరావు, దేవా, బుద్ధ, దశరథ్, త్రినాథ్, బుద్ధ, తిరుపతి, సాదూరం, దామోదరం, సుందర్రావు, రామరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆడాకుల సచివాలయంలో పర్మినెంట్ డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలి...!

- జిల్లా మరియు మండల స్థాయి అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోనిఅధికార యంత్రాంగం.
- ఇబ్బందులు పడుతున్న ఆర్. కొత్తూరు, అడాకుల పంచాయతీల ప్రజానీకం.
- వైయస్సార్ సిపి రాష్ట్ర మీడియా వింగ్ జాయింట్ కార్యదర్శి "గాడి అచ్చురాజు"



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 9 :** మండలంలో అడాకుల సచివాలయంలో సుమారు రెండు సంవత్సరముల నుండి పర్మినెంట్ డిజిటల్ అసిస్టెంట్ లేకపోవడంతో అడాకుల, ఆర్. కొత్తూరు పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మీడియా వింగ్ జాయింట్ కార్యదర్శి గాడి అచ్చిరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై సచివాలయం పరిధిలో సుమారుగా 3000 వేలు జనాభా నివసిస్తున్నారని కంటారం సచివాలయంలో పర్మినెంట్ డిజిటల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న వ్యక్తిని ఆడాకుల సచివాలయానికి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు అన్నారు అయితేఈ రెండు సచివాలయాలలో పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఆడాకుల సచివాలయంలో వివిధ దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయని, కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం కొత్త పెన్షన్ అప్లై చేసుకోవడానికి అవకాశం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆడాకుల సచివాలయానికి డిజిటల్ అసిస్టెంట్ విధులకు హాజరు కాలేదు అన్నారు. దీంతో కొత్త పెన్షన్ అర్హులైన అభ్యర్థులకు అధిక సంఖ్యలో కులం మరియు ఆదాయ సర్టిఫికెట్స్ లేనందున లబ్ధిదారులు సుమారుగా ఐదు రోజుల నుంచి ఆడాకుల సచివాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలకు పెన్షన్లు పెట్టుకోమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదని ఆయన అన్నారు.ఈ విషయాన్ని జిల్లా మరియు మండల స్థాయి యంత్రంగానికి పలుమార్లు తెలియజేసిన వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కొత్త పెంక్షన్స్ అప్లై చేసుకోవడానికి ఈనెల 16వ తేదీతో వెబ్ సైట్ ముగియనుండడంతో కంటారం సచివాలయంలో పని అధికంగా ఉండడం కారణంగా ఆడాకుల సచివాలయానికి ఇంచార్జ్ గా పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ రాలేకపోతున్నాడని తెలిపారు. కావున నిరుపేద ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగం త్వరితగతిన పర్మినెంట్ డిజిటల్ అసిస్టెంట్ ని నియమించ వలసిందిగా వైఎస్ఆర్సిపి స్టేట్ సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీ గాడి అచ్చిరాజు కోరారు.

## మెరుగైన విద్య అందించాలి - ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**జోలాపుట్టు జి.టి.డబ్ల్యూ ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 09.**అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ముంచంగిపుట్టు మండలంలోని జోలాపుట్టు జి.టి.డబ్ల్యు ఆశ్రమ బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా ఎమ్మెల్యే తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేసి వారి చదువు, సబ్జెక్టులపై అవగాహనను పరీక్షించారు. వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంట గది, భోజనశాలను తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యత, పౌష్టికాహారం గురించి ఆరా తీశారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణను కూడా పరిశీలించి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అల్లూరి జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ అరబిరు జగబంధు, వైసీపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు పాంగి పద్మ రావు, మాజీ సర్పంచ్ దొర నీలకంఠం, వైసిపి నాయకులు సులేమాన్, దశరథ్, తిరుపతి, రామరాజు, సుందర్ రావు, బుద్ధ తదితరులు పాల్గొన్నారు.

## నిఘానేత్రంతో ముందస్తు నేర నివారణ



**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్09:** పారిశ్రామిక ప్రాంతం శ్రీనగర్ ఏరియాలో సుబ్బరాజు తన సొంత ఇంటికి సెక్యూరిటీ నిమిత్తం పోలీసు వారు సూచించిన వెంటనే ఆ ప్రాంతం రోడ్లు అన్నీ కవర్ అయ్యే విధంగా 4 సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు.విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ , డీసీపీ లతా మాధురి , ఏసీపీ వెంకట్రావు ఆదేశాల మేరకు ముందస్తు నేర నివారణ చర్యల్లో భాగంగా నిఘానేత్రం కార్యక్రమాన్ని విశాఖపట్నం సిటీ పోలీసులు మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం అవసరమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సుబ్బరాజుకి చెప్పిన వెంటనే స్పందించి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.పోలీసుల సూచనలకు సానుకూలంగా స్పందించిన సుబ్బరాజు 4 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.క్రైమ్ ప్రోన్ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమైన మార్గాలు, ప్రధాన రహదారులు కవర్ అయ్యే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జీ.డి. బాబు , విజయ్ , రాంబాబు లక్ష్మణ్ శేఖర్ తులసి , పోలీస్ సిబ్బంది లాంఛనంగా ప్రారంభించారు. పోలీసుల సూచనలను వెంటనే అమలు చేసి ప్రజా భద్రతకు సహకరించిన సుబ్బరాజు కుటుంబ సభ్యులను ఇన్స్పెక్టర్ జీ.డి. బాబు అభినందించారు. ప్రజల భద్రత కోసం వ్యాపార సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

సీసీ కెమెరాలు నేరాల నివారణతో పాటు నేరం జరిగిన సందర్భంలో నిందితులను గుర్తించడం, నేరాలను ఛేదించడంలో కూడా ఎంతో ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు.

అందువల్ల ఏపీ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ నిబంధనలను పాటిస్తూ ప్రతి ఇంటి వద్ద, ప్రతి దుకాణం, వ్యాపార సంస్థ, ఫుడ్ కోర్ట్ మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో అవసరమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నిఘానేత్రం నేరాలకు అడ్డుకట్ట ప్రజల భద్రతకు భరోసా" అనే లక్ష్యంతో ప్రజలు, వ్యాపార సంస్థల యజమానులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## రసాయన ఎరువులతో పంట దిగుబడి తగ్గుతుంది

- సింగవరంలో పొలంబడి కార్యక్రమం
- వ్యవసాయ అధికారి "పి.శివరాం ప్రసాద్" వెల్లడి




**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 9:** వరిలో పిలకలు సంఖ్య ఆధారంగా దిగుబడి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి పి. శివరాం ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలో సింగవరం లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికా రి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు పొలంబడి కార్యక్రమంలో ఐదవ వారంలో భాగంగా ఒక చదరపు స్క్వేర్ మీటర్ కు ఎన్ని పిలకలు వచ్చాయో లెక్కించి రైతులతో పొలంబడి నిర్వహించడం జరిగిందన్నారు. వరికి వచ్చే పిలకలు ఆధారంగా దిగబడి ఉంటుందని తెలిపారు రైతులు వరి పంటలో ఎరువులు యాజమాన్యం, కలుపు యాజమాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అధికంగా రసాయన ఎరువులు వాడడం వల్ల నిద్ర పురుగులు తగ్గి శత్రువు పురుగులు సంఖ్య పెరుగుతుందని తెలిపారు దీంతో పంట దిగుబడు తగ్గిపోతుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ అధికారి కళ్యాణి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జనసేన అరకు పార్లమెంటు సమన్వయ బృందం సభ్యులుగా " సెగ్గే భావన సాయి జయంతి"

అభినందించిన కొయ్యూరు జనసేన పార్టీ మండల కమిటీ



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 9:**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సమన్వయ కమిటీలో జనసైనికులు వీర మహిళలును సన్నద్ధం చేసేందుకు అరుకు పార్లమెంటు నియోజకవర్గం సమన్వయ బృందం సభ్యురాలిగా సెగ్గే భావన సాయి జయంతిని నియమించడం అభినందనీయమని మండల జనసేన పార్టీ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పార్లమెంటు నియోజకవర్గం తో తోపాటు వీరికి సహాయ బృందాలుగా అరకు పార్లమెంటులో ఒక్కో నియోజకవర్గంలో నుండి ఒకరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల విధి విధానాల కోసం నియమించిన కమిటీలో సభ్యులకు పార్లమెంటు నియోజకవర్గం సమన్వయ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఓటమి పక్షాలతో సమన్వయం చేయడం వీరు బాధ్యత వహిస్తారన్నారు. దీనిలో భాగంగానే కొయ్యూరు మండలం నుండి అరకు పార్లమెంటు నియోజకవర్గం సభ్యులుగా సిగ్గే భావన సాయి జయంతి నియమించడం జరిగిందన్నారు. అలాగే మండల జనసేన పార్టీ నుండి ఉద్యమి సాధిక్ సభ్యులు, క్రియాశీలక సభ్యులు సిగ్గే భావన సాయి జయంతికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఫారెస్ట్ ఎన్విరాన్మెంట్ చైర్మన్ ఎమ్మెల్సీ నాగబాబుతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో ఓటమి నాయకులతో ఏ విధంగా సమన్వయం చేసుకోవాలో దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ అరకు పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ వంపూరు గంగులయ్య కొయ్యూరు మండలం పరిధిలో 14 మంది స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమన్వయ కమిటీని కూడా నియమించడం జరిగిందని తెలిపారు

# అల్లూరి జిల్లా చింతపల్లి లో కుంకుమ పువ్వు సాగు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన అధికారులు.

- కుంకుమ పువ్వు సాగుకు ఇక్కడి వాతావరణం అనుకూలం.
- మండలంలోనిచుంచుమ్ పూడిలో గ్రామంలో గల ప్రభుత్వ
- భూములను పరిశీలన చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్9.** చింతపల్లి ఏజెన్సీ ప్రాంతం వివిధ పంటలు పండించడానికి అనుకూల వాతావరణం కలిగి ఉంది.అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో ప్రతిష్టాత్మక కుంకుమ పువ్వు( సేఫ్రా న్ )సాగుకు జిల్లా యంత్రాంగం చర్యలను వేగవంతం చేసింది. ఈ సందర్భంగా బుధవారం పాడేరు జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చింతపల్లిలో కుంకుమ పువ్వు సాగు కోసం చుంచుం పూడి గ్రామంలో కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చుంచుం పూడి గ్రామంలో గత కొంతకాలంగా ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను గిరిజనులు సాగు చేస్తున్నారని, అటువంటి భూములను అధికారులు గుర్తించి 23 మంది రైతుల నుండి సుమారు 50 ఎకరాల భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఆమె తెలిపారు. కుంకుమపువ్వు సాగు చేయడం ద్వారా చింతపల్లి ప్రాంత గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి అన్నారు. ఈ అంశం జిల్లా చరిత్రలోనే ఒక మైలురాయిగా గా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో భాగంగానే కుంకుమ పువ్వు సాగు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మండలంలోని యువజన శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ హనుమంతు త్రివేణి, మండల కార్యాలయ సిబ్బంది, పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ‘నిజం గెలిచింది’.. 53 దీపాలతో మండల టీడీపీ శ్రేణుల నిరసన

గూడెంకొత్తవీధి మండలంలో ఘనంగా కార్యక్రమం



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం ‘నిజం గెలిచింది’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గూడెంకొత్తవీధి మండలంలో టీడీపీ శ్రేణులు 53 దీపాలు, కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, నిజం చివరకు గెలిచిందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. పార్టీ నాయకత్వం పిలుపు మేరకు మండలంలోని పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొని 53 దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి, మాజీ జడ్పీటీసీ నళిని, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులు వెలిగించి ‘నిజం గెలిచింది’ అంటూ నినాదాలు

సీలేరులో టీడీపీ శ్రేణుల నిరసన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా గూడెంకొత్తవీధి మండలం సీలేరులో టీడీపీ నాయకులు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మూడేళ్ల క్రితం జరిగిన అరెస్టు ఘటనను గుర్తుచేసుకుంటూ 53 కొవ్వొత్తులు వెలిగించి ‘నిజం గెలిచింది’ అంటూ నినాదాలు చేశారు.టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నాగూర్ మీరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇన్‌చార్జి బొర్రా కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు.ఆ చీకటి రోజును గుర్తుచేసుకుంటూ సీలేరులో 53 కొవ్వొత్తులు వెలిగించి ‘నిజం గెలిచింది’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బొర్రా కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బాలకృష్ణ, మారిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ట్రయిల్ రన్



**కూర్మన్నపాలెం :పెన్ పవర్, సెప్టెంబర్ 09:**మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డులో ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ట్రయిల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ మన ఏరియాలో నిర్మించాలని చిరకాల కోరిక నేటికీ నెరవేరిందని. ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జీవీ రమణ, కణితి ఈశ్వరరావు,కడుపుట్ల శ్రీను, మంగా వరప్రసాద్, రమేష్, గణేష్, వివిధ అసోసియేషన్లకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిజాయితీకి ఓటమి ఉండదు న్యాయాన్నిధి అంతిమ విజయం: టిడిపి



**గాజువాక :పెన్ పవర్ సెప్టెంబర్ 09 :**నియోజకవర్గ పరిశీలకులు మాజీమంత్రి కిడారి శ్రావణ్

బుధవారం సాయంత్రం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని 53 రోజులు అన్యాయంగా అక్రమంగా నిర్బంధించడంపై 53 కొవ్వొత్తులతో నిజం గెలిచింది న్యాయం నిలిచింది అనే కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రత్యర్థులను శత్రువులుగా భావించిన గొడ్డలి పార్టీ పాలనలో ఆనాటి ప్రతిపక్ష నాయకులు ఈనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని 53 రోజులు నిర్బంధించి పైశాచిక ఆనందాన్ని పొందిన గొడ్డలి పార్టీ నాయకులు ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్నారని గాజువాక నియోజకవర్గం పరిశీలకులు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు . పార్టీ కార్యాలయంలో ఆనాటి దౌచర్యను ఖండిస్తూ కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం తెలియజేశారు ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు రాజాన రామారావు బొడ్డు నరసింహ పాత్రుడు అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగ కృష్ణ, శ్రీ కనకమహాలక్ష్మి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సాలాపు రామారావు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, వార్డు అధ్యక్షులు వియ్యపు కొండబాబు, రట్టి వాసు. నమ్మి అప్పారావు, సీనియర్ నాయకులు పులి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోయిలాడ శంకరరావు, పోతిన వెంకటేశ్వరరావు, బీసీ ప్రధాన కార్యదర్శి డి.వి సత్యారావు, ములకలపల్లి పెంటయ్య, నంబరు దేముడు, కోన వెంకట్రావు, జిల్లా అధికార ప్రతినిధి సమ్మిడి ఉమా, అదుసుమల్లి దీప్తి, క్లస్టర్ దాట్ల శ్రీనివాసరాజు, ఉరుకుటి అప్పలరాజు, టీఎన్టీయూసీ నాయకులు నమ్మి సింహాద్రి, మైనారిటీ సెల్ అధ్యక్షులు రహమాన్, వాణిజ్య విభాగం నాయకులు మురళీ మనోహర్, అక్కిన లక్ష్మణరావు, అలమండ రాజు, పెన్నింటి భాస్కరరావు, టిఎన్టియుసి నాయకులు అంజిబాబు, అక్కిరెడ్డి శ్రీను, దువ్వి శ్రీను, జాజుల గంగరాజు, ఎలమంచిలి సన్యాసిరావు గుంటూ చిట్టిబాబు, పెదనంబారు దేముడు, సుద్దమల్ల రామారావు, స్వర్ణపుడి సత్యనారాయణ, ఐటీడీపీ నాయకులు అప్పలరాజు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు అండగా బాలాజీ హోటల్ యజమాని

### ప్రతి నెల 9న సీలేరు పీహెచ్‌సీకి వచ్చే గర్భిణీలకు ఉచిత భోజనం



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** “మానవ సేవే మాధవ సేవ” అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ సీలేరు బాలాజీ హోటల్ యజమాని నక్కా జ్ఞానేశ్వరరావు మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మారుమూల ప్రాంతాల నుంచి వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణీలకు ఇకపై ప్రతి నెల 9వ తేదీన ఉచిత భోజనం అందించాలని నిర్ణయించారు.సీలేరు పీహెచ్‌సీకి ప్రతినెలా 9వ తేదీన మారుమూల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గర్భిణీలు వైద్య పరీక్షల కోసం వస్తుంటారు. వారిలో పలువురు భోజనం కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన నక్కా జ్ఞానేశ్వరరావు బుధవారం నుంచి ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత భోజన సదుపాయాన్ని ప్రారంభించారు.ఇప్పటికే గత ఐదేళ్లుగా సీలేరు పీహెచ్‌సీలో ప్రసవం అనంతరం ఆసుపత్రిలో ఉండే బాలింతలకు నక్కా జ్ఞానేశ్వరరావు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. తాజాగా ఈ సేవలను గర్భిణీలకు కూడా విస్తరించారు.ఈ సందర్భంగా నక్కా జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల నుంచి వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణీలకు తన వంతుగా ఏదైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా సీలేరు ఆసుపత్రిలో ప్రసవం అనంతరం చికిత్స పొందుతున్న బాలింతలకు ప్రతిరోజూ ఆసుపత్రికి భోజనం తీసుకువచ్చి అందిస్తామని చెప్పారు.వైద్యాధికారి నుంచి చీటీ తీసుకుని వచ్చిన గర్భిణీలు ఈ ఉచిత భోజన సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు ఈ సేవలు అందుబాటులో ఉండేలా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో పందిరి రాట మహోత్సవం



### ఎల్లో బాయ్స్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక చవితి

**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 9:**తూర్పు నియోజకవర్గం,12వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలు ఎల్లో బాయ్స్, కాలనీవాసుల పందిరి రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విఘ్నాలు తొలగి ఉత్సవాలు దిగ్విజయంగా సాగాలని కోరుతూ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 13వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,శ్రీమహాలక్ష్మి దంపతులు చేతుల మీదుగా పందిరి రాట పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తి భావాన్ని పెంచడంతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. వరసిద్ధి వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యువకులు పాల్గొన్నారు.

## లాటరైట్ కు రైట్ రైట్...

- ప్రజా అభిప్రాయ సేకరణలో లేటరైట్ తవ్వకాలకు గిరిజనులు మద్దతు.....



**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 09):** మండలం లో గల సుందరకోట పంచాయతీ సిరిపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణపై ఆర్డిఓ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ లేటరైట్ త్రవ్వకాలపై అభిప్రాయాలు చెప్పాలని కోరగా సర్వే చేయని కొండ ప్రాంతాల్లో 121 హెక్టార్లో జర్తా లక్ష్మణరావు పేరును త్రవ్వకాలపై ఏడాదికి పది లక్షల టన్నుల త్రవ్వకాలపై అభిప్రాయం కోరడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో కొండపల్లి రాజబాబు మాట్లాడుతూ సిరిపురంలో లేటరైట్ తవ్వకాలపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు.లైటరైట్ త్రవ్వకాల వల్ల ఇక్కడ గిరిజనులకు ఉపాధి కలిగిస్తుందని,రోడ్డు సౌకర్యాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.మరో గిరిజన నాయకుడు బత్తుల కృష్ణ మాట్లాడుతూ లేటరైట్ త్రవ్వకాల వల్ల సి ఎస్ ఆర్ ఫండ్ నిధులు వస్తున్నాయని,ఈ నిధులను గిరిజన గ్రామాలు అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి,ఉపయోగించాలన్నారు.అలాగే త్రాగునీటి సౌకర్యాలకు ఉపయోగించాలన్నారు.ఈ సమావేశంలో సుమారు 15 మంది గిరిజనులు మాట్లాడగా అందరూ లేటరైట్ త్రవ్వకాలకు అనుకూలంగా మాట్లాడారు.అలాగే లేటరైట్ త్రవ్వకం చేసేవారు రేషన్ కార్డు ఉన్న ప్రతి గిరిజన కుటుంబానికి నెలకు 3000 రూపాయలు ఇస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి పీవీ ముకుందరావు,నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు,తాసిల్దార్. ఓ చందన రేఖ,నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ,స్థానిక ఎస్సై వై. తారకేశ్వరరావు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉసిరిగూడెంలో ‘మీ భూమి--మీ హక్కు’ పత్రాల పంపిణీ

56 మంది రైతులకు 306 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన పత్రాల అందజేత



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని ఉసిరిగూడెం గ్రామంలో ‘మీ భూమి--మీ హక్కు’ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 56 మంది రైతులకు 306 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ హాజరై రైతులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భూ రికార్డుల సర్వే, రైతుల హక్కుల పరిరక్షణలో ‘మీ భూమి--మీ హక్కు’ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు, జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఊలం ఈశ్వరరావు, పీసా ఉపాధ్యక్షుడు సడ్ల బుజ్జి పడాల్, లోచల చిన్నబ్బాయి, మొట్టడం సూర్యనారాయణ, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేశగిరి గంగాధర్, మాజీ జనరల్ సెక్రటరీ మామిడి నాగేంద్ర, యూనిట్ ఇన్‌చార్జి మామిడి చంటిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాకూరి చిన్న శివకేశవ, ఐటీడీపీ సభ్యుడు సాగిన సత్యనారాయణ, వీఆర్వో వరప్రసాద్, సర్వేయర్ ఏలియా, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**స్టాప్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 09.**అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోడ్డు భద్రత, పీఎం రహ్ వీర్ మరియు పీఎం రాహత్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాల పాటింపు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణ మరియు ప్రమాద సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహ్ వీర్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులను తక్షణమే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు సహాయం చేసే వ్యక్తులకు 25 వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తారనే విషయాన్ని వివరించారు. అదేవిధంగా పీఎం రాహత్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు రూ.2.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించే సదుపాయం గురించి విద్యార్థులకు తెలియజేశారు. “రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత” అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ గౌరీశంకర్, మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సాయి రమేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు ఘటనకు గుర్తుగా 53 కొవ్వొత్తులతో ర్యాలీ...!

సత్యమేవ జయతే.. నిజమే గెలిచింది: ఎం.వి.వి. ప్రసాద్



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్9:** టిడిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇదే రోజున అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచిన ఘటనను స్మరించుకుంటూ మండలంలోని రవణాపల్లి పంచాయతీ కేంద్రంలో 53 కొవ్వొత్తులతో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా "సత్యమేవ జయతే.. నిజమే గెలిచింది" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, అన్యాయాలు ఎన్ని ఎదురైనా సత్యం, న్యాయం చివరకు విజయం సాధిస్తాయని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, విశ్వాసంతో చంద్రబాబు నాయుడు మరింత బలంగా ప్రజాసేవ కొనసాగిస్తున్నారని అన్నారు.

ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కాకూరి చందర్రావు, మాజీ జెడ్పీటీసీ గాడి శ్రీరామమూర్తి గారితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై ధర్మం గెలిచింది.

- చింతపల్లిలో మిన్నంటిన 'నిజం గెలిచింది' నినాదం.
- చంద్రబాబుకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన.
- అరకు పార్లమెంటు ఉపాధ్యక్షురాలు చల్లంగి జ్ఞానేశ్వరి.




**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 9 :**గత ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యల నుంచి అంతిమంగా ధర్మమే జయించిందని, న్యాయస్థానాల్లో నిజం గెలిచిందని టీడీపీ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షురాలు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. బుధవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపునిచ్చిన 'నిజం గెలిచింది' కార్యక్రమం చింతపల్లిలో ఘనంగా జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి వారు సంఘీభావ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9 నాటి చీకటి రోజును గుర్తుచేసుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబుకు తమ అచంచలమైన మద్దతును ప్రకటించారు. ?అనంతరం జ్ఞానేశ్వరి మాట్లాడుతూ.. కేవలం రాజకీయ కక్షసాధింపుల కోసమే మూడేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున (సెప్టెంబరు 9న) 'గొడ్డలి పార్టీ' అధినేత చంద్రబాబును అక్రమ కేసులో నిర్బంధించిందని ధ్వజమెత్తారు. ఆనాటి నుంచి 53 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి మొత్తం "నిజం గెలవాలి" అంటూ ఆయనకు బాసటగా నిలవడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆ చీకటి రోజులను దాటుకుని, అక్రమ కేసులన్నింటినీ న్యాయస్థానాలు కొట్టివేయడంతో నిజం గెలిచిందని, చంద్రబాబు నిర్బంధం నుంచి సగర్వంగా విడుదలయ్యారని హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పార్టీకి, చంద్రబాబుకు నైతిక మద్దతుగా నిలిచి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గళమెత్తిన ప్రతి ఒక్కరికీ, యావత్ తెలుగు సమాజానికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రాము, సీనియర్ నాయకులు అంద్రాబు లక్ష్మణరావు, సోమేశ్, రమణ, కేశవ్, భూషణం, మధు తదితర నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ గూటికి కోరాడ అవినాష్



**విశాఖ తూర్పు పెన్ పవర్, సెప్టెంబర్ 9 :**ప్రధాని మోదీ నాయకత్వానికి ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు కోరాడ అవినాష్ తెలిపారు. బుధవారం విశాఖలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సమక్షంలో ఆయన సుమారు 200 మంది అనుచరులతో కలిసి పార్టీలో చేరారు.జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిడి సుజాతరాజ్ నేతృత్వంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. అవినాష్ కు మాధవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అవినాష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు,తూర్పు ఇంఛార్జ్ కె.రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నేరాలపై అవగాహన -- శ్రీ రాఘవేంద్ర స్కూల్‌లో క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమం




**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్09:**విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ , డీసీపీ , ఏడీసీపీ , ఏసీపీ ఆదేశాల మేరకు ముందస్తు నేర నివారణ చర్యల్లో భాగంగా క్రైమ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గాజువాకలోని శ్రీ రాఘవేంద్ర స్కూల్ నందు ఇన్స్పెక్టర్ జి.డి. బాబు , గాజువాక ఎస్ఐ హరికృష్ణ , సిబ్బంది విజయ్ కుమార్, రాంబాబు, తులసి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

**చదువుపై ప్రత్యేక దృష్టి,**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు,చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని , నేరాలకు దూరంగా ఉండాలని,

తెలియని వ్యక్తులతో అనవసరంగా పరిచయాలు పెంచుకోకూడదని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. తల్లిదండ్రులకు విద్యార్థులే అవగాహన కల్పించాలి అన్నారు. విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ఇంటి భద్రత కోసం ప్రతి ఇంటిలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. టివికెమెరాలు నేరాల నివారణతో పాటు నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ప్రతి ఇంటి వద్ద సిసి టివి కెమెరా ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు, ఇతర నేరాలను ముందుగానే నిరోధించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడి ఇంటి పరిసరాల్లో సిసిటివి ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. పోలీసులు నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఏదైనా నేరం జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని తెలిపారు.

పోలీసులకు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ, అవసరమైన సహకారం అందిస్తామని తెలియజేశారు.

మీరు కేవలం మంచి విద్యార్థులుగా మాత్రమే కాకుండా

**మంచి పౌరులుగా కూడా ఎదగాలి.**

మీకు తెలిసిన ఒక మంచి విషయం -- మీ కుటుంబాన్ని రక్షించవచ్చు. మీరు చెప్పే ఒక సమాచారం ఒక నేరాన్ని అడ్డుకోవచ్చుఅని, ప్రతి విద్యార్థి నేను నా కుటుంబం , నా పాఠశాల ,నా సమాజం అనే బాధ్యతతో ముందుకు సాగాలని పోలీసులు సూచించారు.విద్యార్థులు కార్యక్రమంలో తెలుసుకున్న నేర నివారణ అంశాలను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేసి నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రజల భద్రత -- పోలీసుల బాధ్యత మాత్రమే కాద ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. సిసిటివిఏర్పాటు చేసుకుందాం -- నేరాలను అరికడదాం -- సురక్షిత సమాజాన్ని నిర్మిద్దాం.

# పింఛన్ల దరఖాస్తు గడువు పెంచాలి - సిపిఎం



- మండల వ్యాప్తంగా ముందుకు సాగని పెన్షన్ ఆన్లైన్ ప్రక్రియ.
- మండల సిపిఎం నాయకుడు, పెసా కమిటీ కార్యదర్శి కొర్ర శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 09.**ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించాలని సిపిఎం ముంచంగిపుట్టు మండల నాయకుడు, పెసా కమిటీ కార్యదర్శి కొర్ర శంకర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన వనుగుమ్మ సచివాలయ కేంద్రంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం సెప్టెంబర్ 7 నుంచి సెప్టెంబర్ 16 వరకు కొత్త పింఛన్ల దరఖాస్తుల స్వీకరణకు, ఆన్‌లైన్ నమోదుకు అవకాశం కల్పించిందని, అయితే తక్కువ గడువు ఉండటం వల్ల సదరం సర్టిఫికెట్లు, ఇతర ధృవీకరణ పత్రాలు సమకూర్చుకోవడం కష్టంగా మారిందని, అర్హులైన పేదలు నష్టపోకుండా గడువును మరో 10 నుంచి 15 రోజులు గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ నెలలో 12, 13, 14 తేదీలలో వరసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో గ్రామ సచివాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ జరగకపోతే పెన్షన్ దారులు ఆన్లైన్ చేసుకునే అవకాశం కోల్పోతారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవడంతో, ఒకేసారి పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు ఆన్‌లైన్ పోర్టల్‌ను మరియు సచివాలయాలను ఆశ్రయించడం వల్ల సర్వర్లపై లోడ్ పెరిగి సాంకేతిక ఇబ్బందులతో ఆన్‌లైన్ ప్రక్రియ మందగించిందని, ఇప్పటికే రెండు రోజులుగా పింఛన్ల ఆన్లైన్ విధానం మండల వ్యాప్తంగా సచివాలయాల్లో ఆన్లైన్ ప్రక్రియ పూర్తిస్థాయిలో కొనసాగటం లేదన్నారు. ఈ నేపథ్యంలో పింఛన్ల దరఖాస్తు గడువును పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులు సుందర్, సుఖదేవ్, కె త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల దరఖాస్తు గడువు పెంచాలి: ఢిల్లీ సనపల



**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్09:**సెలవుల కారణంగా అర్హులైన లబ్ధిదారులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారుల నుంచి ప్రస్తుతం సచివాలయాల ద్వారా పింఛన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సెప్టెంబర్ 16వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉండటంతో, అనేక మంది అర్హులైన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా రెండో శనివారం , ఆదివారం, వినాయక చవితి పండుగ వంటి వరుస సెలవులు రావడంతో సచివాలయాల సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. పింఛన్‌కు అవసరమైన వివిధ ధ్రువపత్రాలు పొందడంలో కూడా ప్రజలకు సమయం పడుతోంది. దీంతో అర్హత ఉన్నప్పటికీ కేవలం గడువు ముగియడం వల్ల కొంతమంది పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి తరపున జనసేన యువ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఏ ఒక్కరూ పింఛన్ పథకానికి దూరం కాకుండా, ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కొత్త పింఛన్ల దరఖాస్తు గడువును మరికొంతకాలం పొడిగించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వరుస సెలవులు, ధ్రువపత్రాల సమస్యలు, సాంకేతిక కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయిన ప్రజలకు అదనపు అవకాశం కల్పిస్తే పేద, వృద్ధ, వితంతు, దివ్యాంగులు , ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుంది అన్నారు.

ప్రజల ఇబ్బందులను మానవతా దృక్పథంతో పరిగణించి, పింఛన్ దరఖాస్తు గడువును పొడిగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రకృతి రైతులకు బ్రహ్మాస్త్రం తయారీపై అవగాహన.

**గుమలక్ష్మీపురం సెప్టెంబర్ 09 పెన్ పవర్.**మండలంలో దుడ్డుఖల్లు క్లస్టర్ విశాల వీ.వో డొంగరకిక్కువ గ్రామంలో బుధవారం నాడు ఎం.ఎం గణేష్ చంద్ర ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ బ్రహ్మాస్త్రం సాముహికంగ తయారు చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ,రసాయనిక ఎరువుల్ని పూర్తిగా విముక్తి కలిగించి ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్క రైతు మొగ్గ చూపించాలని.రసాయనిక ఎరువులు వాడడం వలన కలిగే అనర్థాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.రసం పీల్చే పురుగుల,గొంగళి పురుగులను నివారించేందుకు బ్రహ్మాస్త్రాన్ని రైతులచే తయారు చేయించడం జరిగిందన్నారు.కావలసిన పదార్థాలు,వేపాకులు మూడు కేజీలు,గానుగ ఆకులు రెండు కేజీలు,సీతాఫలం ఆకులు రెండు కేజీలు,ఆముదం ఆకులు రెండు కేజీలు,బొప్పాయి ఆకులు రెండు కేజీలు,అలాగే 10 లీటర్ల ఆవు మూత్రం,10 లీటర్ల నీటీలో వేడి




చేసి తయారు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతివ్యవసాయ సిబ్బంది ఎఫ్.ఎమ్.టీ ప్రసాదు,ఐ.సి.ఆర్.పి లు మరియు రైతులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ కార్యకర్త.కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 09 పెన్ పవర్.**మండలం ఎల్విన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మహంతి చంద్రశేఖర్ (హరి) అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం నాడు ఎల్విన్ పేటలోని చంద్రశేఖర్(హరి)స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పార్టీకి సీనియర్ కార్యకర్తగా చంద్రశేఖర్(హరి)అందించిన సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.ఆయన మృతి పార్టీకి,కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శలో మాజీ మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు,దామోదర్ రావు,చిన్న,రాజేష్,తదితరులు ఉన్నారు.

# విశాఖలో ఐయాటో సదస్సుకు సర్వం సిద్ధం

**అధికారులకు జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబరు 9:** విశాఖపట్నం వేదికగా సెప్టెంబర్ 10, 11, 12 తేదీల్లో నిర్వ హించనున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరే టర్స్ (ఐయాటో) 41వ వార్షిక సదస్సుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అధికారుల ను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. సదస్సులో భాగంగా ఈ నెల 10న ఉదయం 6 గంటల నుంచి బీచ్‌రోడ్డులో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తదితరులు హాజరుకానున్నందున అవస రమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచిం చారు.ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించనున్న గాలా డిన్నర్‌కు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సు రెండో, మూడో రోజుల్లో జరిగే బిజినెస్ టు బిజినెస్ (బి2బి) సమావేశాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

పోలీసు బందోబస్తు, అగ్నిమాపక భద్రత, విద్యుత్ సరఫరా, ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, స్టాళ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. లైజన్ అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సదస్సుకు హాజరయ్యే అతిథుల తో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు.సమీక్ష సమావేశంలో ఐయాటో అధ్యక్షుడు రవి గోసైన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజనిష్ కైస్థా, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ రజ్దాన్, ఏపీ టూరిజం అథారిటీ డిప్యూటీ సీఈవో ఎ. శ్రీనివాస్, విశాఖ ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, పర్యాటక శాఖ అధికారులు మాధవి, జగదీశ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కొత్త పింఛన్ల దరఖాస్తుకు గడువు పొడిగించాలి.

- రాష్ట్ర కమిటీ సభ్యులు, సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్,తోట జీవన్.
- సర్వర్లు సక్రమంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- అర్హులైన వృద్ధులు,వితంతువులు,పేదలకు పింఛన్లు మంజూరు చేయాలి.



**పార్వతీపురం సెప్టెంబర్ 09 పెన్ పవర్.**ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించినప్పటికీ,దరఖాస్తు ప్రక్రియలో అనేక నిబంధనలు విధించడం వల్ల వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులు, పేదలు,అర్హులైన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సి.పి.ఐ.(ఎమ్ ఎల్)రెడ్ స్టార్ రాష్ట్ర కమిటీ సభ్యులు కా,తోట జీవన్న ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం నాడు పార్వతీపురం జిల్లా రెడ్ స్టార్ పార్టీ కార్యాలయంలో మరొక రాష్ట్ర కమిటీ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన పత్రాలు,వివిధ ధృవపత్రాలు సమర్పించాల్సి రావడంతో ఇప్పటికే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,దీనికితోడు ఆన్‌లైన్ సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడం,సర్వర్ డౌన్ కావడం,సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల అర్హులైన అనేక మంది దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతున్నదని అన్నారు.ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ వరకు మాత్రమే గడువు విధించడం కూడా ఆందోళన కలిగిస్తోందనీ,గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని వృద్ధులు,వితంతువులు,నిరుపేదలు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో మధ్యవర్తులు,మీ సేవా కేంద్రాలపై ఆధారపడాల్సి వస్తుందని,మరియు సర్వర్లు పనిచేయకపోవడంతో వారు పలుమార్లు తిరగాల్సి వస్తుందన్నారు.పింఛన్ అనేది పేదలు,వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సామాజిక భద్రత.దానిని పొందేందుకు ప్రజలను అనవసరమైన నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి,కొత్త పింఛన్ల దరఖాస్తు గడువును పొడిగించాలనీ కోరారు.అలాగే ముఖ్యంగా,సర్వర్లు ఆన్‌లైన్ వ్యవస్థలు 24 గంటలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలి.దరఖాస్తు ప్రక్రియను సరళీకరించాలి.వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులు, పేదలు దరఖాస్తు చేసుకునేందుకు ప్రత్యేక సహాయ 4 కేంద్రాలు ఏర్పాటుచేయాలి.దరఖాస్తు చేసుకునే సమయంలో సాంకేతిక సమస్యల వల్ల అర్హులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ విధానాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలి.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేయాలి.ప్రభుత్వం తక్షణమే చొరవ చూపి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని,సి.పి.ఐ.(ఎమ్ ఎల్) రెడ్ స్టార్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొత్స మోహన్రావు పాల్గొన్నారు.

# క్యాంప్ కార్యాలయంలో కోవత్తులు ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ విప్.

.కక్షపూరిత రాజకీయాలకు చరమగీతం.నిజమే గెలిచింది.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు.



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 09 పెన్ పవర్.**తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా గుమ్మలక్ష్మీపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'నిజం గెలిచింది'కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్యాండిల్ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గత ప్రభుత్వ హయాంలో కక్షపూరితరాజకీయాలతో చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు.అయితే ఆ కేసులు నిలవలేకపోయాయని,ప్రజాస్వామ్యంలో చివరకు నిజమే గెలిచిందని అన్నారు.చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని అప్పట్లో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకున్న టీడీపీ నాయకులు,కార్యకర్తలు.చంద్రబాబు నాయుడు పునరాగమనాన్ని ధర్మానికి,న్యాయానికి లభించిన విజయంగా అభివర్ణించారు.నిజం ఎప్పటికైనా గెలుస్తుందని,ప్రజల తీర్పే అంతిమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# "రేషన్ కోసం వెళ్లిన తల్లి.. తిరిగిరాని లోకాలకు!"

గుండెపోటుతో గిరిజన మహిళ మృతి


తల్లిని కోల్పోయిన కుమార్తె కన్నీరుమున్నీరు



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:**జీకే వీధి మండలం దారకొండలో గిరిజన మహిళ బత్తుల లక్ష్మి (43) గుండెపోటుతో బుధవారం మధ్యాహ్నం అకాల మృతి చెందింది. జీసీసీ డిపో నుంచి రేషన్ సరుకులు తీసుకుని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో కళ్లు తిరుగుతున్నాయని చెప్పి, ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై కుప్పకూలిపోయింది.అక్కడే ఉన్న స్థానికులు వెంటనే ఆమెను దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించడంతో పాటు సీపీఆర్ చేసి, ఆక్సిజన్ అందించి, ఈసీజీ పరీక్ష నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చింతపల్లికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని సప్పర్ల వద్ద ఆమె మరోసారి తీవ్ర అస్వస్థతకు గురైంది.దీంతో సప్పర్ల ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో ఆమె మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తిరిగి దారకొండకు తీసుకువచ్చారు.లక్ష్మి భర్త పదేళ్ల క్రితమే మృతి చెందాడు. ఆమెకు ఒక కుమార్తె ఉంది. దారకొండలో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. ఆమె కుమార్తె ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది.తల్లిని కోల్పోయిన కుమార్తె మృతదేహంపై పడి కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది. లక్ష్మి అకాల మృతితో దారకొండలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు ఆమె మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# కోనసీమ జిల్లా అమలాపురంలో గ్రౌండ్‌రెంట్ భూములకు విముక్తి





– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 9:** మండలం మాచవరంలో గ్రౌండ్ రెంట్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలను కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం, మాచవరంలోని గ్రౌండ్ రెంట్ స్థలాలను 1908 సెక్షన్ 22ఏ1 జాబితా నుంచి విముక్తి కల్పిస్తూ సీఎం అన్నారు. గ్రౌండ్ రెంట్ సైట్స్‌గా 22ఏ 1 నిషేధిత జాబితాలో ఉన్న ఈ భూములకు విముక్తి కల్పించి లబ్దిదారులకు అప్పగించారు. మాచవరంలోని జయంతి నగర్ లో లబ్దిదారుల నివాసాలకు వెళ్లి వారితో మాట్లాడిన ముఖ్యమంత్రి 120 ఏళ్లుగా నిషేధిత జాబితాలో ఉండిపోయిన ఈ భూములకు విముక్తి కల్పించి పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. గ్రౌండ్ రెంట్ స్థలాలను గ్రామ కంఠం భూములతో సమానంగా పరిగణించి 22ఏ1 నిషేధిత జాబితా నుంచి తొలగించినట్టు వివరించారు. ఈ ప్రక్రియతో అమలాపురం, మాచవరం, ముమ్మడివరం, రామచంద్రాపురంలో మొత్తం 1416 మంది నివాసితులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 1281 సర్వే నెంబర్లలోని 57.37 ఎకరాల భూమికి విముక్తి కల్పించామన్నారు.

# సీలేరు జూనియర్ కళాశాలలో విద్యార్థులతో రేషన్ బియ్యం బస్తాల తరలింపు?

- చదువుకోమని పంపితే.. బస్తాలు మోయిస్తున్నారని తల్లిదండ్రుల ఆవేదన
- బైక్‌పై బస్తాలు తరలిస్తుండగా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:**తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య అభ్యసించాలని ఆశతో కళాశాలకు పంపిస్తుంటే, సీలేరు జూనియర్ కళాశాలలో విద్యార్థులతో రేషన్ బియ్యం బస్తాలను తరలిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు బైక్‌లపై రేషన్ బియ్యం బస్తాలను తీసుకెళ్తున్న దృశ్యాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.విద్యార్థులతో ఈ విధంగా పనులు ఎందుకు చేయిస్తున్నారని ప్రశ్నించగా, ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగానే ఈ పనులు చేస్తున్నట్లు కళాశాల సిబ్బంది చెబుతున్నారని సమాచారం. అయితే విద్యార్థుల చేత బరువైన బస్తాలను మోయించడం, ముఖ్యంగా వాటిని బైక్‌లపై తరలించేలా చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.విద్యార్థులు బైక్‌పై బస్తాలు తీసుకెళ్తున్న సమయంలో అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకు ఎవరు సమాధానం చెబుతారు? అని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల పేరుతో విద్యార్థులతో చేయాల్సిన సేవా కార్యక్రమాలు, వారి భద్రతకు ఇబ్బంది కలిగించే పనుల మధ్య తేడాను కళాశాల యాజమాన్యం గుర్తించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# టిడిపి అంటేనే నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం

- కుతుడలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం.
- మాకవరం పంచాయతీ టీడీపీ అధ్యక్షులు కొచ్చో కామరాజు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 09.**కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి వంటి అంశాలను ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని, టిడిపి అంటేనే నమ్మకం అభివృద్ధి సంక్షేమని ముంచంగిపుట్టు మండలం, మాకవరం పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు కొచ్చో కామరాజు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో కుతుడలో ఇంటింటికి తిరిగి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యనీ ప్రజలకు వివరించమన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత పాలనకు ఉన్న తేడాను స్పష్టం చేస్తూ, ప్రజల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరించి, తద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నేతృత్వంలో టీడీపీ చేపట్టిన బృహత్తర ప్రచార కార్యక్రమం 'ఇంటింటికీ తెలుగుదేశం, 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' రికార్డు స్థాయిలో విజయవంతంగా కొనసాగుతోందనీ కామరాజు వెల్లడించారు. 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటినీ పలకరించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, నిర్దేశిత గడువు కంటే ముందే కోటికి పైగా కుటుంబాలను సందర్శించి రికార్డు నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు.

# దుచ్చరపాలెంలో ముమ్మరంగా భూముల రీ-సర్వే

- అత్యాధునిక సాంకేతిక పరికరాలతో పక్కాగా భూముల కొలతలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 9:**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమం గూడెం కొత్తవీధి మండలంలోని దుచ్చరపాలెం గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతోంది. అత్యాధునిక సాటిలైట్ సాంకేతిక పరికరాల సహాయంతో భూముల సరిహద్దులను పక్కాగా గుర్తిస్తూ కొలతలను వేగవంతం చేస్తున్నారు.ఈ క్రమంలో బుధవారం దుచ్చరపాలెం గ్రామంలో జరుగుతున్న రీ–సర్వే పనులను డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల సర్వేయర్ ఆదినారాయణతో కలిసి సర్వే జరుగుతున్న తీరును, సంబంధిత రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీ–సర్వే ద్వారా రైతుల భూములకు డిజిటల్ భద్రత కల్పించడంతో పాటు భూముల సరిహద్దులపై తలెత్తే వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రీ–సర్వేలో భాగంగా స్థానిక రైతుల నుంచి వారి భూములకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్లు నారాయణమ్మ, రెవెన్యూ సిబ్బందితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి 'ఆదిత్య వేద-2కె26' జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్

- సెప్టెంబర్ 11, 12 తేదీల్లో ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం -- ప్రో. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి




**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 08 :** గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్ 'ఆదిత్య వేద-2కె26- కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఇంజనీర్స్ డే సందర్భంగా గత 17 సంవత్సరాలుగా 'ఆదిత్య వేద' పేరుతో జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ టెక్‌ఫెస్ట్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. కళాశాలల ద్వారా నేరుగా, అలాగే ఆన్‌లైన్‌లోనూ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు.ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించేందుకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్ట్, పోస్టర్, పేపర్ ప్రజెంటేషన్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతోపాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులకు అవసరమైన వసతి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలను పరస్పరం పంచుకుని నూతన జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు 'ఆదిత్య వేద-2కె26' చక్కటి వేదికగా నిలుస్తుందని డా. సతీష్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి. శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఆదిరెడ్డి రమేష్, డా. ఎస్. రమాశ్రీ, డా. తంగజం, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

- రెమిడియల్ టీచింగ్ తప్పనిసరిగా నిర్వహించాలి
- గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ పిల్లి రమేష్





**(గొల్లప్రోలు పెన్ పవర్ సెప్టెంబరు 9: )**విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ సూచించారు. గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.పదో తరగతి విద్యార్థులతో అన్ని సబ్జెక్టుల్లో చదివించడం, రాయించడం ద్వారా వారి ప్రగతిని స్వయంగా పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా రెమిడియల్ టీచింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

**విద్యార్థులకు మోటివేషన్ క్లాస్**

అనంతరం పదో తరగతి విద్యార్థులందరితో ప్రత్యేకంగా మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థి దశలోనే కష్టపడి, ఏకాగ్రతతో, ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని డీఈఓ తెలిపారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా రాణిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.

**భాషపై పట్టు అవసరం**

అనంతరం ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. భాషా ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా చదవడం, రాయడం నేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భాషపై పట్టు సాధిస్తే సోషల్ సైన్స్ వంటి సబ్జెక్టుల్లోనూ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరుస్తారని పేర్కొన్నారు.

**ఆరవ తరగతి నుంచే గణితంపై పట్టు**

గణిత ఉపాధ్యాయులు ఆరవ తరగతి నుంచే విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలపై పటిష్టమైన శిక్షణ అందించాలని డీఈఓ ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే గణితంపై పట్టు సాధించేలా బోధించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెన్నా శ్రీనివాస వెంకట శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశాభి, సీఆర్‌ఎంపీలు రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే కిచెన్ గార్డెన్ల లక్ష్యం



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలిలోని ప్రధాన ఫౌండేషన్ పాఠశాలను సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ అధికారి డి. రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఒకటి, రెండు తరగతులు చదువుతున్న విద్యార్థులు స్వయంగా పెంచుతున్న కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. ఇందులో భాగంగా వరి పంటను పరిశీలించి, కిచెన్ గార్డెన్ నిర్వహణలో ఆసక్తి చూపుతున్న చిన్నారులను, ఉపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్‌ను అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు డి. రమేష్ బాబు తెలిపారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, పోషకాహారం పట్ల అవగాహన పెంపొందించేందుకు కిచెన్ గార్డెన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్‌ను అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు.

## చేబ్రోలులో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన




**(గొల్లప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9: )** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ పంచాయతీలో కొత్త పెన్షన్ల దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదు, వారికి అందుతున్న మంచినీటి సదుపాయం, ఇతర మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి కె. శైలజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. సెలట్ రాజు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## పోషణ్ మాసోత్సవాలకు శ్రీకారం



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9:**మన అంగన్వాడి--మన బాధ్యత" నినాదంతో ఐసిడిఎస్ కొత్తపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ మాసం--2026 కార్యక్రమాలకు బుధవారం ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో వెబ్‌కాస్ట్ ద్వారా శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల ద్వారా తల్లులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించనున్నారు.ఆరోగ్యకరమైన బిడ్డలు--అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్--బలమైన సమాజం" లక్ష్యంగా వివిధ అంశాలపై ఐదు వారాలపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆహార వైవిధ్యం, పోషకాహార వనరుల వినియోగం, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలు, సమాజ భాగస్వామ్యం, తల్లీబిడ్డల ఆరోగ్యం, శిశువుల మానసిక--శారీరక వికాసం, తొలి 1,000 రోజుల ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.అలాగే ప్రధానమంత్రి మాతృ వందన యోజన తదితర సంక్షేమ పథకాలపై అర్హులైన వారికి అవగాహన కల్పించి, శతశాతం నమోదు జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఎంపీడీఓ, ఎంఈఓ, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ×జణా సూపరిండెంట్ లు కె. పద్మావతి అరుంధతిఆధ్వర్యంలో నిర్వహించారు.

## వాడపల్లి వెంకన్న సన్నిధిలో భక్తుల సందడి

స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం అందించిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9:** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. బుధవారం స్వామివారి సన్నిధిలో నిర్వహించిన అష్టోత్రం పూజలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు అందజేశారు. నిడమర్రుకు చెందిన చేకూరి కృష్ణంరాజు, కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు. వాడపల్లి ఆలయంలో భక్తుల కోసం నిత్య అన్నదాన సేవలు కొనసాగుతున్నాయి.




## విద్యుత్ వాహనాలతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డే వేడుకలు

**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 09:**గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, ఎలక్యూషన్స్, ఎలక్ట్రిక్ క్విజ్, పవర్ పజిల్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఎనర్జీ వినియోగం ఎంతో కీలకమని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సాంకేతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమానికి అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజ్‌మెంట్ ఎం.వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా. కె. సత్యనారాయణ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవేదన




**పిఠాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 09** కొత్తపల్లి మండలం మూలపేట గ్రామం మూలపేట శ్రీరాయవరపు అచ్యుతమ్మ జగన్నాధ రావు జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాయవరపు అచ్యుతమ్మ జగన్నాధ రావు జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు గతంలో తొండంగి మండలంలో పనిచేసిన సమయంలో లైంగిక వేధింపులు పాల్పడినట్లు నిర్ధారణ అయిందని కానీ కొంతమంది కావాలని మూలపేట స్కూల్లో జరిగినట్టు దీన్ని చిత్రీకరిస్తున్నారని, ఈ సంఘటన ముందు ఆయన పని చేసిన స్కూల్లో జరిగిందని మూలపేట స్కూల్లో ఎటువంటి సంఘటనలు జరగలేదని ఈ స్కూలుకి మంచి రిప్యుటేషన్ ఉందని, నో అడ్మిషన్ బోర్డు పెట్టిన ప్రభుత్వ ప్లస్ టు పాఠశాలలో మాది మొదటిదని పిఠాపురం నియోజవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మమ్మల్ని మా స్కూల్ ని అభినందించడం జరిగిందని అటువంటి మంచి పేరు ఉన్న ఈ స్కూలుకి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురామని దయచేసి రూమర్స్ నమ్మద్దని ఆవేదన వ్యక్తం చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com